క్లుప్తంగా

నేడు రోడ్డు పనులకు భూమిపూజ

అడ్డతీగల: అడ్డతీగల మండలం బొడ్లంక నుంచి అచ్చియ్యపేట గ్రామాల మధ్య నాలుగు కిలోమీటర్ల మేరకు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శనివారం మధ్యా హ్నం 1.30 గంటలకు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభిస్తారని ఎల్లవరంలోని ఎమ్మెల్యే కార్యాలయ వర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భీముడుపాకలు, చిన్న అడ్డతీగల, పింజరికొండ గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు.

గులాబీ మొక్కలకు గిరాకీ


సంతలో విక్రయిస్తున్న గులాబీ మొక్కలు

డుంబ్రిగుడ: మండలంలోని శుక్రవారం అరకు వారపు సంతలో గులాబీ మొక్కలకు గిరాకీ ఏర్పడింది. కాకినాడ నుంచి తీసుకొచ్చిన మొక్కలను వ్యాపారులు విక్రయించారు. స్థానిక మహిళలు అధిక సంఖ్యలో కొనుగోలు చేశారు. ఒక్కో గులాబీ మొక్క రూ.120 నుంచి రూ.150 వరకు విక్రయించారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం


గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎటపాక: మంచి పోషకాహారం తీసుకోవటంతో వ్యాధి నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ ఎటపాక ప్రాజెక్ట్ సీడీపీవో విజయగౌరి అన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన వృద్ధులు,రోగులకు రాగి జావ పంపిణీ చేసారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న ఆహారం తయారీని వివరించారు. డాక్టర్స్ శేషిరెడ్డి, దేవినాగ్, సర్పంచ్ దుర్గాలక్ష్మి, కార్యకర్తలు సుశీల, కళావతి, పద్మ తదితరులున్నారు.

రోడ్డు పనుల పరిశీలన


దబ్బమామిడిలో రోడ్డు నాణ్యతను తనిఖీ చేస్తున్న ఈఈ డేవిడ్‌రాజు

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు ప్రధాన రహదారి నుంచి తోటకూరపాలెం, బూరుగువాడ, కణతలబంద, దబ్బమామిడి గ్రామాల మీదుగా బండిగడ్డ గ్రామ ప్రధాన రహదారిని కలుపుతూ సుమారు రూ.5 కోట్లతో నిర్మిస్తున్న బీటీరోడ్డు నాణ్యతను గిరిజన సంక్షేమశాఖ ఈఈ డేవిడ్‌రాజు శుక్రవారం తనిఖీ చేశారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించమని సైటు ఇంజనీరుకు సూచించారు. ఈ రోడ్డు నిర్మా ణంపట్ల సంతప్తి వ్యక్తం చేశారు. డిఈఈ నాగరాజు, ఏఈ సత్యనారాయణ, సచివాలయ ఇంజనీరింగు అసిస్టెంటు శ్రీనివాసుదొర పాల్గొన్నారు.

శివారు గ్రామాలకు రహదారి


రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నేతలు

దేవీపట్నం: ఇందుకూరుపేటలో జడ్పీటీసీ గ్రాంట్ రూ. 10 లక్షలతో పండా తమ్మన్నదొర ఇంటి వద్ద నుంచి గ్రామ సచివాలయం సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన జరిగింది. ఎంపీపీ కుంజం మురళీ, సర్పంచ్ కారం కృష్ణబాబు, నాయకులు బాబ్జి , సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ, గొర్రెల వెంకటేశ్వరరావు, కోసు లక్ష్మణ్, ఇంజినీరింగ్ సిబ్బంది వెంకటేష్, అనూష పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం


బాకురులో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం తదితరులు


గిన్నెలకోట జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి తరలివచ్చిన గ్రామస్తులు


పెదలోచలిలో రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్డును అందజేస్తున్న సర్పంచ్ చినకుమారి


చింతపల్లిలో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ అనుషాదేవి, ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు


టీపీ వీడు వైద్యశిబిరంలో రోగులకు కళ్లద్దాలు అందిస్తున్న వైద్యులు


పెదమట్టపల్లిలో ఆరోగ్య సురక్ష బ్రోచర్లు అందజేస్తున్న నాయకులు, అధికారులు


చామగడ్డలో శిబిరానికి వచ్చిన గ్రామస్తులను పరీక్షిస్తున్న సిబ్బంది


కూనవరంలో వైద్య కిట్లు ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


మారేడుమిల్లిలో కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ ఆనంద్ తదితరులు


జీకే వీధిలో బాలుడిని పరీక్షిస్తున్న వైద్యులు

గూడెంకొత్తవీధి: ఇంతాడ పంచాయతీలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిబిరంలో 420 మందికి వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. శిబిరాల వల్ల కలిగే లాభాలను వివరించారు. వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనంద్, సర్పంచ్‌లు బొబ్బిలి లక్ష్మి, రామకృష్ణ, తహశీల్దారు ప్రసాదరావు, ఈవోఆర్‌డీ పాపారావు, స్థానికులు పాల్గొన్నారు.

హుకుంపేట: బాకురులో నిర్వహించిన శిబిరంలో 570 మందికి వైద్య పరీక్షలు చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, డీటీ రంగారావు, వైస్ ఎంపీపీ కొండలరావు, సర్పంచ్‌లు బి.వెంకటరమణ, డి.పద్మకుమారి, ఎంపిటీసీ సభ్యులు రజని, నాయకులు సత్తిబాబు, సదాశివరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: గిన్నెలకోటలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 508 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీడీవో ఎల్.పూర్ణయ్య, సర్పంచ్ ఎస్.చిన్నతల్లి, ఎంపీటీసీ నిర్మల, వైద్యాధికారులు కిశోర్‌కుమార్, కిరణ్‌కుమార్, ఎంఈవో కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: పెదలోచలిలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 322 మందికి వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ చినకుమారి, డాక్టర్లు శశికాంత్, సోందొర, రోజ్‌మేరీ, వైస్ సర్పంచ్ నీలకంఠం, జెసీఎస్ ఇన్‌ఛార్జీ కళ్యాణం, ఎంపీటీసీ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: జాజులపాలెంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 330 మందికి వైద్యపరీక్షలు చేశారు. ఎంపీపీ కోరాబు అనూషాదేవి, ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, లంబసింగి వైద్యాధికారి నీరజ, కిటుముల సర్పంచ్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: గౌరిదేవిపేటలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 480 మందికి వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ దుర్గాలక్ష్మి, రాజులు, డాక్టర్లు శేషిరెడ్డి, దేవినాగ్, విష్ణుప్రియ, అనిత, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: పెదమట్టపల్లిలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 307 మందికి వైద్య పరీక్షలు చేశారు.వైద్యాధికారి ధనలక్ష్మి, సర్పంచ్ వెట్టి లక్ష్మి, తహసీల్దార్ ఎస్.శ్రీధర్, ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని చికిలింతలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 326 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యాధికారి యామిని ప్రియదర్శిని, డాక్టర్లు ఆదిలక్ష్మి, సాయిరాం, రవీంద్ర, నానాజీ, సర్పంచ్‌లు సూరిబాబు, మురళీకృష్ణ, కోఆప్షన్ మెంబర్ అడపా కామేష్, ఉప సర్పంచ్‌లు సోమరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: చామగడ్డలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 390 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యాధికారులు నరేంద్ర, దినేష్,, ఈఓపీఆర్‌డీ డి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: రేగులపాడులో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 255 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జావిజయ, జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, వైద్యాధికారి శ్రీనివాసమూర్తి, సర్పంచ్ రామారావు, వైఎస్ ఎంపీపీ పెంటయ్య, డాక్టర్లు రామారావు, శ్రీనివాసరావు, సునీల్ కుమార్, రాజీవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : చింతలపూడిలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 306 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ కడబాల ఆనంద్, డాక్టర్లు జగదీష్, రాజేష్, ప్రభాకర్, ఎంపీటీసీ జోగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వరన్

చింతపల్లి: పంచాయతీ కార్యాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందాలని త్రిసూర్ కేరళ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ ప్రతినిధి ఈశ్వరన్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలపై ఇండియన్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ ధ్రువీకరణ జారీ కోసం స్థానిక కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. రాజ్యాంగం కల్పించిన 29 అంశాలను పంచాయతీలలో అమలు చేయాలని సర్పంచ్ దురియా పుష్పలత, కార్యదర్శి శ్రీనివాస్‌లకు సూచించారు. పంచాయతీల పరిధిలో ప్రధానంగా ఐదు అంశాలను పరిశీలిస్తున్నట్టు చెప్పారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, లంబసింగి కార్యదర్శి గోవింద్ పాల్గొన్నారు.

వాతావరణానికి అనుకూలంగా సాగు


మాట్లాడుతున్న ఏవో మదుసూధన్

గూడెంకొత్తవీధి: వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా సాగు చేపట్టాలని వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మత్స్యరాజు సూచించారు. సలహా కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖాధికారుల నుంచి సలహాలు తీసుకుని పంటలను సాగు చేయాలన్నారు.రైతు భరోసా రైతులకు అండగా నిలిచిందన్నారు. పీఎం కిసాన్, ఈకేవైసీ చేయించుకోవడంతో పెడింగ్‌లో ఉన్న రైతుల వివరాలను తెలిపారు. ఆర్‌బీకెల ద్వారా ధాన్యం, రాగులు కొనుగోలు చేస్తారన్నారు. త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారన్నారు. ఏవో మదుసూధన్ రావు మాట్లాడుతూ పలు విషయాలను వివరించారు. బోర్డు సభ్యులు బాలయ్య, పద్మ, ఆర్‌బీకే ఇన్‌చార్జి పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పక్కా భవనాల్లో ప్రభుత్వ పాలన


ఏనుగురాయిలో సచివాలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ నరసింగరావు

ముంచంగిపుట్టు: ప్రతి కార్యాలయానికి పక్క భవనం నిర్మించి తద్వారా ప్రభుత్వ పాలనను ప్రజలకు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని సర్పంచ్ ఎస్.నరసింగరావు అన్నారు. మండలంలో ఏనుగురాయి పంచాయతీ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనం, ఆర్‌బీకే భవనాల నిర్మాణ పనులను సర్పంచ్ నరసింగరావు పరిశీలించారు. నాణ్యతలో రాజీ లేకుండా నిర్మాణాలు చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నరసింగరావు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా పంచాయతీ కేంద్రల్లో పక్కా భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రామకృష్ణ

జి.మాడుగుల: మండలంలో పాలమామిడి పంచాయతీ కొక్కిరాపల్లిలో రూ.14.80లక్షలతో చేపడుతున్న రోడ్డు పనులను సర్పంచ్ సురభంగి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పాడేరు ఎమెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రత్యేక చొరవతో గ్రామానికి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్టు చెప్పారు. రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రోడ్డు సమస్య తీరినట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండంనాయుడు, ఎంపీటీసీలు గబ్బాడి సన్యాసిదొర, కూడా చిన్నారావు, జెసీఎస్ మండల ఇన్‌ఛార్జీ ఎల్.కళ్యాణం, సచివాలయ కన్వీనర్ వేముల రాధ, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్లు రామకృష్ణ, అంద్రయ్య, సింగర్బ సచివాలయ కన్వీనర్ సూర్యప్రకాష్‌నాయుడు, క్రిష్టయన్ సెల్ అధ్యక్షుడు నీలకంఠమ్మ, నాయకులు ప్రశాంత్, తాతారావు, సింహచలం, మత్స్యరాజు, చంటిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ జ్యోతి, బాలు తదితరలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదవాలి


స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థులతో ఉపాధ్యాయులు తదితరులు


రాజవొమ్మంగిలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

గంగవరం: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గంగవరంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో ఎంఈవో-2 మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణ ఆకట్టుకుంది. స్వాతంత్య్ర సమరయోధులు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం ఝాన్సీ హెప్సన్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: ఆజాదికా అమృత్ మహోత్సవకార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రాజవొమ్మంగిలో అమృత కలశ యాత్ర జరిగింది. జెడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, ఎంపీటీసీ గంగదుర్గ, ఈఓపీఆర్డీ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట


పోతవరంలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను ఇస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు: రాష్ట్ర ప్రజలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో స్వర్ణయుగాన్ని చూస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఎం.భీమవరం పంచాయతీలో పోతవరం, చీడికోట, వాలుగూడెం, గౌడుగుమామిడి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 321 గడపలను సందర్శించారు. గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను వివరించారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి రాకతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ఇప్పటివరకు ఏ ప్రజాప్రతినిధి రాలేదని స్థానికులు చెప్పారు. 13 మంది గిరిజనులకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు పంపిణీ చేశారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. ఎంపీపీ బడుగు రమేష్, సర్పంచ్ సువర్ణకుమారి, వైస్ ఎంపీపీ వెంకటరమణ, సచివాలయ కన్వీనర్ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు బాబులు,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, బీసీ కార్పోరేషన డైరెక్టర్ గాడి నాగమణి, జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ, సర్పంచ్‌లు రమేష్, రాజుబాబు, నాయకులు గంగాధర్, పాల్గొన్నారు

ఏజెన్సీ అభివృద్ధికి ప్రాధాన్యం

రంపచోడవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేశారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. డీవీ కోట సచివాలయం పరిధిలో డీవీ కోట, జగమిట్లపాలెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర, వైస్‌ఎంపీపీ పండా కుమారి, కార్యకర్తలు,నాయకులు, గృహసారథులు పాల్గొన్నారు.


డి.వెలమలకోటలో గ్రామస్తులతో మాట్లాడుతున్న రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి

కోళ్ల పెంపకంపై రైతులకు అవగాహన

అరకులోయ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాటు కోళ్ల పెంపెకం ద్వారా నాటు కోళ్ల పెంపకం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలని పశుసంవర్ధక శాఖ ఏడీ రాజరవికుమార్ అన్నారు. పద్మాపురం పంచాయతీ కేంద్రంలో రైతులకు అవగాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు కోళ్ల పెంపకంపై ప్రోత్సహకం అందిస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ సుస్మిత, పశుసంవర్ధక సిబ్బంది సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం


బడదనాంపల్లిలో ఏర్పాటైన ఆధార్ కేంద్రం

రాజవొమ్మంగి: నేషనల్ పోస్టల్ వీక్ నేపథ్యంగా రాజవొమ్మంగి మండలంలోని లోతట్టు గ్రామం బడదనాంపల్లి బ్రాంచ్ పోస్టాఫీస్‌లో శుక్రవారం ఒక రోజు ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటైంది. అంత్యోదయ దివాస్ కార్యక్రమాల్లో భాగంగా ఆధార్ నమోదుకు బడదనాంపల్లి బ్రాంచ్ పోస్టాఫీస్ ఎంపికైనట్లు పోస్ట్‌మాస్టార్ సీతారామరాజు తెలిపారు. ఆధార్ సేవల కోసం చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వందకు పైగా గిరిజనులు తరలి వచ్చారని ఆయన తెలిపారు. కొత్తగా ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులు వంటి సేవలు నామమాత్రమపు రుసుంతో అందజేయడం జరిగిందన్నారు. పోస్టల్ అధికారులు ఎం. అనిల్‌కుమార్, కే. రాజేష్, ఎం.రామ్మూర్తి, ఐపీఓ ఎల్. నాయుడు, ఎంఓ. శ్రీను పాల్గొన్నారు.

సారా ధ్వంసం


సారాను ధ్వంసం చేస్తున్న ఎస్ఈబీ అధికారులు

రంపచోడవరం: రంపచోడవరం ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న మద్యం, సారాను ఎస్ఈబీ ఈఎస్ డీవీజీ తెలిపారు. 41 కేసులకు సంబంధించి 310 లీటర్ల సారా, మద్యం శుక్రవారం ధ్వంసం చేసినట్లు తెలిపారు.

ఆయన మాట్లాడుతూ సారా, అక్రమ మద్యం , గంజాయి నేరాలకు సంబంధించి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అందరి సహకారంతో వీటిని అరికట్టేందుకు టోల్ ఫ్రీ నెంబరు 14500కు సమాచారం ఇవ్వలన్నారు. ఈ దాడుల్లో సీఐ ఆనంద్, ఎస్ఐ బి.ఫణీంద్రకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వయోజన విద్యకు ప్రాధాన్యం



వయోజన విద్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ గంగరాజు, సర్పంచ్ పున్నమ్మ తదితరులు

అనంతగిరి: వయోజన విద్యా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎంపీపీ శెట్టినీలవేణి అన్నారు. మండలంలోని కొండిబ పంచాయతీ సమిధ సంస్థ ఆధ్వర్యంలోని ఇండియా లిటరసీ మిషన్ కొల్‌కత్తా వారి సహకారంతో వయోజన విద్యాకేంద్రాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి, జడ్పీటీసీ గంగరాజు, స్థానిక సర్పంచ్ పున్నమ్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు, సమిధ సంస్థచేస్తున్న సేవలను కొనియాడారు. వయోజన విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. సమిధ సంస్థ కార్యదర్శి వీరభద్రరావు, వెంకటేశ్వరరావు, బుద్ధరాజు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్య అభ్యసించాలి

డుంబ్రిగుడ: కించుమండ పంచాయతీ కోసోంగుడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను హెచ్ఎం విలీయం కేరీ ఆధ్వర్యంలో చాపరాయి జలపాతం, పోలీసుస్టేషన్, ఎంఈవో కార్యాలయాలకు తీసుకెళ్లి, అక్కడి విధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంఈవో సుందరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి, ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

వంతెన నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ జబ్బర్, నేతలు

ముంచంగిపుట్టు: మండలంలో బరడ పంచాయతీ పిల్లగండువా గ్రామ సమీపంలో వాగు వద్ద వంతెన, రోడ్డు నిర్మాణానికి నిర్మాణానికి, కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలతో ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ జబ్బర్, సర్పంచ్ పార్వతి, ఎంపీటీసీ నోబ్బోలు శుక్రవారం పరిశీలించారు.పిల్లగండువా వాగును చూసి కొలతలు తీశారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మార్గాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఈ జబ్బర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో గ్రామానికి పక్క రహదారి కల్పించాలని, వాగు వద్ద వంతెన నిర్మించాలని, వంతెన కోసం కలెక్టర్‌కు సర్పంచ్ పార్వతి, ఎంపీటీసీ నోబ్బో, గ్రామస్తులు తెలియజేయడంతో రహదారి, వంతెన నిర్మాణానికి అవసరమైన ప్రదేశాని పరిశీలించినట్టు ఆయన తెలిపారు.